

కాల్పోల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



రెంజల్‌లో మాట్లాడుతున్న బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్



మెండోరా గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బాల్కొండ అభ్యర్థి ప్రశాంత్‌రెడ్డి

# బీఆర్ఎస్ ధూంధాం

**ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు**

బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. చేసిన అభివృద్ధి వివరిస్తూ.. మ్యానిఫెస్టోలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తుండడంతో ఎక్కడికక్కడే స్థానికులు అభ్యర్థులకు ఘనస్వాగతం పలుకుతున్నారు. వేలాదిగా తరలివస్తూ అభ్యర్థులకు నీరాజనం పలుకుతున్నారు. బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు అభ్యర్థుల సమక్షంలో పార్టీలో చేరుతున్నారు.



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న అర్బన్ అభ్యర్థి బిగాల గణేశ్, మహేశ్, కుటుంబ సభ్యులు



గోవూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బాన్సువాడ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి



ఆర్మూర్ పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి జీవన్‌రెడ్డి

# బీఆర్ఎస్‌కు ఆటో యూనియన్ మద్దతు

- **ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

ఖలీల్‌వాడి, నవంబర్ 21 : బీఆర్ఎస్ అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తాకు నిజామాబాద్ ఆటో యూనియన్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. నగరంలోని బస్టాండ్ వద్ద సీ ఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆటో డ్రై వర్ల గురించి ఆలోచన చేశాడని, తమ జీవితాలు బాగుపడాలనే ఉద్దేశంతో ఫిట్‌నెస్ ట్యాక్స్ రద్దు చే శారన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా తమ గురించి ఆలోచన చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలని ముక్తకంఠంతో నినదించారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

## బీఆర్ఎస్ ప్రజల ప్రభుత్వం



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తున్నది. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆలోచన చేస్తున్నది. మా ఆటో డ్రైవర్ల గురించి గత ప్రభుత్వాలు ఏనాడూ ఆలోచన చేయలేదు. మా సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కే.

**- అబ్దుల్ జబ్బార్, ఆటో డ్రైవర్**

## మా జీవితాల్లో వెలుగు నింపారు



బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే మా జీవితాల్లో వెలుగులు నిండాయి. ఒకవైపు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఆటోలపై ఫిట్‌నెస్ ట్యాక్స్‌ను కూడా రద్దు చేశారు. ఇంతకన్నా ఏం కావాలె. మా గురించి ఆలోచన చేసిన బీఆర్ఎస్‌కే మా పూర్తి మద్దతు తెలుపుతున్నాం.

**-శంకర్, ఆటో డ్రైవర్**

## మా గురించి ఆలోచించిన ఏకైక వ్యక్తి కేసీఆర్



మా బతుకుల గురించి ఆలోచన చేసిన ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అందరం సంతోషంగా ఉన్నాం. వేరే పార్టీలకు ఓటు వేస్తే మళ్లీ కష్టాలు కొని తెచ్చుకున్నట్లే. బీఆర్ఎస్ అభ్యర్థి గణేశ్ గుప్తాకే మా ఓటు.

**-సాయిలు, ఆటో డ్రైవర్**

## గతంలో మా గురించి ఎవరూ పట్టించుకోలేదు



గత ప్రభుత్వాలు ఎన్ని ఏండ్లు పాలించినా మా గురించి పట్టించుకోలేదు. కానీ సీఎం కేసీఆర్ ఒక్కరే ఆటోడ్రైవర్ల జీవితాల గురించి ఆలోచించి మంచి నిర్ణయం తీసుకున్నారు. మళ్లీ బీఆర్ఎస్‌కే మా సంపూర్ణ మద్దతు.

**- పాషా, ఆటో డ్రైవర్**

# గులాబీ గూటికి యువత



ఎమ్మెల్సీతో సెల్ఫీ దిగుతున్న యువతులు



పార్టీలో చేరిన నాయకులకు కండువాలు కప్పుతున్న ఎమ్మెల్సీ కవిత

ఖలీల్‌వాడి/బోధన్, నవంబర్ 21 : నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో పెద్ద సంఖ్యలో యువతీయుకు లు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువత ఎమ్మెల్సీ కవి తకు తల్వార్‌ను బహూకరించారు. యువతీయువకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ వచ్చి న తర్వాతే నగరం అద్భుతంగా తయారైందని తెలిపారు.

**బోధన్ నేతలు..**

బోధన్ నియోజకవర్గంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నిజామాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో బోధన్ ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ ఆబేద్ అలీ, మాజీ కౌన్సిలర్ మీర్ వహీద్ అలీ, రెంజల్ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుపతి హన్మాండ్లు (బుజ్జి) బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**సింగిల్‌విండో మాజీ చైర్మన్...**

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన సింగిల్‌విండో మాజీ చైర్మన్ చిక్కెల లక్ష్మణ్ స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో పార్టీలో చేరారు. లక్ష్మణ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జాన్కంపేట్ గ్రామానికి చెందిన నాయకులు జయవర్ధన్, సుంకరి రాజా గౌడ్, అమ్జద్‌తో పాటు పలువురు ఉన్నారు.